తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
21 జూలై 2025
పేజీలు : 10



# అట్టహాసంగా.. ఆషాఢ బోనాలు

**జనంసాక్షి యంత్రాంగం, జులై 20 జనంసాక్షి) :**

**పాపన్నపేట, జులై 20 (జనంసాక్షి) :** పాపన్న పేటలోని ముత్యాల పోచమ్మ,నల్ల పోచమ్మ తల్లికి ఆషాడ మాసం చివరి ఆదివారం సం దర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వ ర్యంలో అట్టహసంగా బోనాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అమ్మవార్లకు ఒడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేప కొమ్మలు, కుంకుమ, పసుపు, పూలు, నైవేద్యంతో అందంగా అలంకరించిన కుండలను మహిళలు నెత్తిన పెట్టుకొని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి మాతకు సమర్పించారు. యువకులు, పోతురాజుల నృత్యాలు కనువిందు చేశాయి. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.బంధు మిత్రులతో సంస్థాన్ పాపన్నపేటలో సందడి నెలకొంది.

**మొగుడంపల్లి, జులై 20 (జనం సాక్షి):** మొగుడంపల్లి మండల పరిధిలోని ధనశ్రీ, గుడిపల్లి, గ్రామాలలో బోనాల మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పోతరాజు వేషధారణ అందరినీ అలరించింది. ఆషాఢ మాసంలో దేవి తన పుట్టింటికి వెళుతుందని నమ్మకంబీ అందుకే భక్తులు ఈ పండుగ సమయంలో దేవిని దర్శించుకుని తమ స్వంత కూతురు తమ ఇంటికి వచ్చిన భావనతో, భక్తి శ్రద్ధలతోనేగాక, ప్రేమాను రాగాలతో బోనాలను ఆహార నైవేద్యంగా సమర్పిస్తారు. పూర్వకాలంలో ఈ పండుగ రోజున దుష్టశక్తులను పారద్రోలటానికి ఆలయ ప్రాంగణంలో ఒక దున్నపోతును బలి ఇచ్చేవారు. నేడు దున్నపోతులకు బదులు కోడి పుంజులను బలి ఇవ్వడం ఆనవాయితీగా మారింది. పండుగ రోజున స్త్రీలు పట్టుచీరలు, నగలు ధరిస్తారు. పూనకం పట్టిన కొందరు స్త్రీలు తలపై కుండని (బోనం) మోస్తూ డప్పుగాళ్ళ లయబద్ధమైన మోతలకు అనుగుణంగా దేవిని స్మరిస్తూ నర్తిస్తారు. దేవీ అమ్మవారి సోదరుడైన పోతురాజును ప్రతిబింబించే ఒక మనిషి చేత పండుగ సమూహాన్ని నడిపించడం ఇంకొక ఆనవాయితీ. పోతురాజు పాత్రను పోషించే వ్యక్తి స్ఫు రద్రూపిగా బలశాలిగా ఉంటాడుబీ ఒంటిపై పసుపు, నుదుటిపై కుంకుమ, కాలికి గజ్జెలు కలిగి, చిన్న ఎర్రని ధోతీని ధరించి డప్పువాయిద్యానికి అనుగుణంగా ఆడతాడు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. *మిగతా 6లో..*



# రేషన్ కార్డుల పంపిణీ చారిత్రాత్మకం

## పాలాభిషేకం నిర్వహించిన మక్తల్ కాంగ్రెస్ నాయకులు

**మక్తల్, జూలై 20 (జనంసాక్షి)**
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని మక్తల్ కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడ్డారు. ఆది వారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎ.రవి కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లలో నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదని, 2023 వరకు మక్తల్ నియోజకవర్గంలో 74 వేల రేషన్ కార్డులు ఉంటే ప్రస్తుతం ఆ సంఖ్య 81 వేలకు చేరిందని అన్నారు. తాము అదనంగా కొత్తగా 7వేల రేషన్ కార్డులను మంజూరు చేశామని తెలిపారు. దీంతో దాదాపు కొత్తగా 43 వేల మంది పేర్లు రేషన్ కార్డులలో నూతనంగా నమోదయ్యాయని తెలిపారు. గతంలో నియోజకవర్గ వ్యాప్తంగా 52 గ్రామాలలో రేషన్ షాపులు లేకపోవడంతో పక్క గ్రామాలకు వెళ్లి తెచ్చుకునే పరిస్థితి ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో 38 గ్రామాలలోనే రేషన్ సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆయా గ్రామాల్లోనే రేషన్ సరుకులు తీసుకునే ఏర్పాట్లు చేశామని, మిగతా కొన్ని గ్రామాల్లో సైతం అతి త్వరలో పూర్తి చేస్తామన్నారు. గత పదేళ్లుగా రేషన్ డీలర్లు నూతన కార్డుల కోసం ప్రజలు అడుగుతుంటే చాలా ఇబ్బందులు పడ్డామని రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్వయంగా తెలిపిన విషయాన్ని నేతలు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ ప్రభుత్వమని, పేద ప్రజలకు గత పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వకపోగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డులు ఇచ్చామని, అదేవిధంగా గత పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ సైతం నియోజకవర్గంలో

# 23న విద్యాసంస్థల బంద్




*మిగతా 4లో..*

# వాహనాల తనిఖీలు



*మిగతా 5లో..*

# ఎరువుల కొరత లేదు



*మిగతా 4లో..*



# కురిసిన వానతో చిగురించిన ఆశలు



**రాజాపూర్, జులై 21 (జనంసాక్షి) :**
నాలుగు రోజుల క్రితం వరకు ఎండుమోహం పట్టిన పంటలు మొక్కజొన్న, జొన్న, కంది,పత్తి వంటి చెలక పంటలు మరో రెండు మూడు రోజుల్లో వర్షం కురవకపోతే ఎండిపోతాయని, రైతుల మోహం కూడ చిన్నబోయింది. గురువారం రాత్రి కురిసిన వానతో రైతుల మదిలో ఆశలు చిగురించాయి. పంటలు అన్ని పచ్చగా కలకలలాడుతూన్నాయి. కాని వర్షాలు కురిసినప్పుడే రైతులకు యూరియా, డిఏపి ఎక్కువగా అవసరమవుతుంది. యూరియా కొరత ఉందని రైతులు ముందుగానే ఎక్కువ మొత్తం కొనుగోలు చేయడం కూడా కొరతకు కారణం అవుతుంది. అవసరమైనంత యూరియా వాడితే అందరూ రైతులకు పంటలకు అందే అవకాశం ఉంటుందని వ్యవసాయ నిపుణులు అంటున్నారు.



## క్రిష్ణ మండల వివోఏల సంఘం అధ్యక్షులుగా లక్ష్మీబాయి

**క్రిష్ణ, జూలై 20 (జనం సాక్షి):**
కృష్ణ మండలం వివోఏల సంఘం నూతన అధ్యక్షులుగా లక్ష్మీబాయి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని క్షిరాలింగేశ్వర దేవాలయంలో జరిగిన వివోఏల సమావేశ ంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా లక్ష్మి బాయ్ (క్రిష్ణ) ఉపాధ్యక్షులుగా శంకరమ్మ (మురహరిదొడ్డి) కార్యదర్శిగా శంకర్ (చేగుంట) సహాయ కార్యదర్శిగా :మహా దేవ్ (ఖాన్ దొడ్డి) కోశాధికారిగా క్రిష్ణ (గుడెబల్లూరు), గౌరవ అధ్యక్షులుగా మహేందర్ (హిందూపూర్) మిగతావారిని సభ్యులుగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు లక్ష్మి బాయ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళ గత 20 సంవత్సరాలు గా మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్న వివోఏలకు కనీస వేతనం అమలు చేయకుండా ప్రభుత్వం చిన్న చూపు చూడడం సరికదాని అన్నారు. ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా ఎన్నిక ల్లో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, అలాగే ఉద్యోగ భద్రత కల్పించి, నిరాశ్రయులైన వివోఏల కుటుంబాలకు ఇన్సూరెన్స్ వర్తింప చేయాలనీ తలకు మించిన ఆన్లైన్ పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏలు కుమారి, పద్మమ్మ,లింగప్ప, తహార్, లక్ష్మి, క్షిరమ్మ, సబమ్మా, తదితరులు, పాల్గొన్నారు.

## ఉమ్మడి పాలమూరు జిల్లాకు కేంద్రం రూ.100 కోట్ల నిధుల మంజూరు పట్ల హర్షం

**మాగనూర్ (జనం సాక్షి):**



కేంద్ర ప్రభుత్వం పాలమూరు ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక నిధులు మంజూరు చేయటం పట్ల ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు. మూడోసారి దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ప్రధాన ఆలోచ నతో ఉంది కాబట్టి అందులో భాగంగా 2021-22వ సంవత్సరంలో నిర్వ హించిన దేశ వ్యాప్త సర్వే ఆధారంగా తీవ్ర వర్ష భావం ఉన్న జిల్లాలుగా. దేశంలో 12 రాష్ట్రాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో మన తెలంగాణకు చెందిన మూడు జిల్లాలను అందులో ముఖ్యం గా తెలంగాణ రాష్ట్రంలో వెను కబడిన జిల్లాలుగా ఉన్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మహబూబునగర్ నారాయణపేట నాగర్ కర్నూల్‌ను ఎంపిక చేయడం సంతోషకరమని అన్నారు. వీటికి కరువు నివారణ నిమిత్తం 15వ ఆర్థిక సంఘం సూచన మేరకు జాతీయ నిర్వహణ విపత్తు నిధి కేంద్రం రూ.100 కోట్లను కేటాయించడం శుభ పరిణామం అన్నారు. అందుకు కృషి చేసిన ఎంపి అరుణమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి ఆహ్వానం

**నాగర్ కర్నూల్, జూలై 20(జనంసాక్షి):**



జిల్లా కేంద్రంలోని నెల్లికొండ వద్ద గల ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్ తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, కెమిస్ట్రీ , జువాలజీ, డైరీ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్ సబ్జెక్టుల్లో బోధించేందుకు ఆసక్తి కలిగిన అతిథి అధ్యాపకులు పీజీలో 55 శాతం మార్కులతో ఉన్నవారు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నెట్/ సెట్/పిహెచ్ డి అర్హత కల్గిఉండి బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. జూలై 23(బుధవారం)వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రధాని మోదీ ధ్యేయం

### పీఎం జన్ దాన్ ధాన్య పథకం రైతులకు వరం - బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప

**కృష్ణ, జూలై 20 (జనం సాక్షి):**
ప్రధాని నరేంద్ర మోదీ రైతుల సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయన్ని బలోపేతం చేసే లక్ష్యంతో నూతన పథకం పీఎం జన్ దాన్ ధాన్య తీసుకు రావడం హార్షించగ విషయం అని బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప అన్నారు. ఈ పథకం ద్వారా దేశం లోని 100 జిల్లాలను ఎంపిక చేయగా అందులో తెలంగాణలో 3 జిల్లాలను ఎంపిక చేయగా దాంట్లో ఉమ్మడి మహబూబ్ నగర్ ఉండడం, శుభ పరిణామం అని 2021,22 సంవత్సరంలో దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వే ఆధారంగా వర్ష పాతం అధికంగా ఉన్న జిల్లాలను దేశంలో 12 రాష్ట్రలు తెలంగాణలో మూడు వెనుకబడిన జిల్లాలకు ప్రయోజనాలు చేకూరె విధంగా కరువు నివారణ నిమిత్తం 15వ ఆర్థిక సంఘం సూచన మేరకు జాతీయ విపత్తు నిర్వహణ ప్రత్యేక నిధుల ద్వారా రూ. 100కోట్లు మంజూరు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మూడోసారి దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ప్రధాన ఆలోచనతో గ్రామీణ రైతు కుటుంబల ఆదాయ భద్రతను దృష్టిలో ఉంచికొని తీసుకు వచ్చిందే ఈ పీఎం జన్ దాన్ ధాన్య ఉద్దేశం అని అన్నారు.

అదేవిధంగా ఈ పథకం కింద రైతులకు సబ్సిడీ కింద వ్యవసాయ పనిముట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇదే కాకుండా 50 శాతం సబ్సిడీతో ఎరువులు అందించడం, కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ప్రతి 4 నెలలకు ఒక సారి రైతుల ఖాతాల్లో డబ్బులు వేయడం, రైతులు ప్రకృతి వైపరిత్యం ద్వారా పంటలు నష్టపోతే ఇన్సూరెన్స్ ఇవ్వడం చూస్తుంటే రైతుల పట్ల, దేశ వ్యవసాయం బలోపేతం పట్ల ప్రధాని నరేంద్ర మోదీకి ఉన్నా ప్రతేక శ్రద్ధ హార్షించ దగ్గ విషయం అని అన్నారు. కార్యక్రమంలో ప్రధాని కార్యదర్శులు దండు రాఘవేంద్ర, అశోక్ గౌడ్, కరిమని తిమ్మప్ప, ఉపాధ్యక్షులు లింగప్ప, డీకే ప్రమీల, రాంగోపాల్,మారెప్ప కార్యదర్శులు భీమేష్, వెంకటరెడ్డి, కోశాధికారి ప్రకాష్ అయ్యా తదితరులు పాల్గొన్నారు.

# సన్నాహాక సభను విజయవంతం చేయండి

**బిజినేపల్లి జూలై 20 జనం సాక్షి.**
వికలాంగుల పెన్షన్ రూ. 6000కు పెంచాలని, వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత, బీడీ కార్మికుల పెన్షన్ రూ. 4000కు పెంచాలని, అలాగే పూర్తి స్థాయి కండరాల క్షీణత వ్యాధి కలిగిన వారికి రూ.15000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే వికలాంగుల చేయూత పెన్షన్దారుల మహా గర్జన ఛలో హైదరాబాద్ విజయవంతం చేయడానికై ఈనెల 21న ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్‌లో జరుగు సన్నాహాక సభకు విచ్చేస్తున్న మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం వికలాంగుల చేయూత పెన్షన్ దారులతో సమావేశం ఆదివారం బిజినేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మంగు అంజి మాదిగ అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆదెప్ప నాగార్జున మాదిగ, మద్దిలేటి మాదిగ జిల్లా ఇంచార్జ్ లు కో- ఇంచార్జిలు గూట విజయ్ మాదిగ, కరిగళ్ళ దశరథం మాదిగ హాజరై మాట్లాడారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ర్వహించ తలపెట్టిన సభను విజయవంతం చేయాలని వారు కోరారు. అనంతరం బిజినెపల్లి గ్రామ వికలాంగుల చేయూత పెన్షన్ దారుల కమిటీలు నియమించారు.

వికలాంగుల కమిటీ : అధ్యక్షులు : చుక్క రాజశేఖర్ ఉపాధ్యక్షులు: యాద య్య, ప్రధానకార్యదర్శి: పిట్టల ఆంజనేయులు, చేయూత పెన్షన్దారుల కమిటీ :అధ్యక్షులు : దార మౌని చంద్రకళ, ఉపాధ్యక్షులు మొల్గర నాగమ్మ, వితంతువుల కమిటీ :

అధ్యక్షురాలు : చిట్టెమ్మ, ఉపాధ్యక్షురాలు : బైని దానమ్మ, ప్రధాన కార్యదర్శి : మంగి మనమ్మ, వృద్దుల కమిటీ : అధ్యక్షులు ఖలీల్ సాహెబ్, ప్రధాన కార్యదర్శి :కరిగల్ల బాలస్వామి ఉపాధ్యక్షులు: గుంపుల ఊసన్న, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలి





బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

**మక్తల్, జూలై 20 (జనంసాక్షి)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ సత్తా చాటుతామని జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మక్తల్ పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధిపత్య కుల పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ లను చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మూడు పార్టీల ఎజెండా ఒక్కటేనని, పథకాల పేరుతో బహుజన ప్రజలను మోసం చేసి ఆధిపత్య కుల నాయకులే అధికారం చలాయిస్తున్నారని మండిపడ్డారు. అధికారం ఒక్క కులానికి పరిమితమయ్యిందంటూ విమర్శిం చారు. బహుజన సమాజం ఆత్మ గౌరవం కేవలం బీఎస్పీ తోనే సాధ్యమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ జుట్ల నరేందర్, జిల్లా కార్యదర్శి బండారి చంద్ర శేఖర్, మక్తల్ అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య, మక్తల్ మండల అధ్యక్షులు పరుశురాం, అసెంబ్లీ నాయకులు కేవీ నరసింహ, కరకు బస్వరాజ్, కృష్ణ మండల అధ్యక్షులు మల్లికార్జున్, బీఎస్పీ నాయకులు మల్ రెడ్డి, లక్ష్మణ్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఆషాడ మాస బోనాలు

## మహంకాళి అమ్మవారు అందరిని చల్లగా చూడాలి

**- మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే తూముకుంట నరసారెడ్డి**







**తూప్రాన్ జులై 20 (జనం సాక్షి):**
తూప్రాన్ మహాకాళి అమ్మవారు వారు అందరిని చల్లగా చూడాలని అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండేటట్లు దీవించాలని కోరుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తెలిపారు. తుఫాన్ ఉజ్జయిని మహంకాళి జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని అందని చల్లగా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా, లబ్ది పీర్ల శ్రీనివాస్ గౌడు, నాగరాజు గౌడ్, ఐవి ఫ్ రాష్ట్ర కోశాధికారి నారాయణ గుప్త, పుర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రుద్రసేన యూత్ ఆధ్వర్యంలో మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ గజ్వేల్ బిఆర్ఎస్ ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, ఆధ్వర్యంలో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తూప్రాన్ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గబ్బుల సంతోష, సంధ్య ఆధ్వర్యంలో మహిళలు ఊరేగింపుతో వెళ్లి అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు. తూప్రాన్ పట్టణంలోనిలోని వివిధ సంఘాల చెందిన మహిళలు బ్యాండ్ మేళాలతో ఊరేగింపు మహిళలు అమ్మవారికి బోనం సమర్పించారు రజక సంఘం కుమ్మరి సంఘం శాలివాహన సంఘం ముదిరాజ్ సంఘం ఇతర కుల సంఘాల ఆధ్వర్యంలో ఒక్కో సంఘముగా వచ్చి అమ్మవారికి బోనం సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మహంకాళి బోనాలు ఉత్సవాలు పట్టణంలో ఘనంగా జరిగాయి. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జాతరకు వచ్చిన భక్తులకు పులిహోర, లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

### చేర్యాల పంచతంత్ర పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

**చేర్యాల జూలై 20 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలోని పంచతంత్ర పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు కలిసి ఘనంగా బోనాల పండుగ జరిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోతరాజుల వేషధారణలో బోనాలతో దగ్గరలో ఉన్న దేవాలయానికి వెళ్లి బోనం సమర్పించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ప్రిన్సిపల్ శ్యామల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పోతరాజుల వేషధారణలో విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. ఈ వేడుకను చూడడానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

### ఎదుల్లాపూర్ గ్రామంలో..

**శివ్వంపేట జూలై 20 జనంసాక్షి:** మండల పరిధిలో ఎదుల్లాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో గ్రామస్తులు మహిళలు బోనాల ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలకు పసుపు, కుంకుమ బొట్లతో, వేప మండలతో బోనాలకు అందంగా అలంకరించారు. ఆదివారం సాయంత్రం మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలను ఎత్తుకొని, పోతరాజుల విన్యాసాల మధ్యన డీజే సౌండ్ తో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కల్లూరి కీర్తన హన్మంత్ రావు, కల్లూరి వెంకటేష్, సునందా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మ్యాకల యాదిరెడ్డి, డాక్టర్ కల్లూరి సంతోష్ కుమార్ లతోపాటు మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే





**అమీన్ పూర్, జూలై 20 (జనం సాక్షి)**
ఆషాడమాసం బోనాల పండుగను పురస్కరించుకొని ఆదివారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీలలో గల అమ్మ వారి దేవాలయాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మ వారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని దేవాలయాల వద్ద బోనాల పండగ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా అమ్మవారికి బోనాలు

**రాయికోడు, జూలై 20 (జనం సాక్షి) :** మండల పరిధిలోని జంబిగి, రాయికోడు, సింగీతం, తదితర గ్రామాలలో ఆదివారం అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఆయా గ్రామాలలోని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మహిళలు బోనాలకు ప్రత్యేక అలంకరణ చేసి భాజ భాజంతులతో ఆటపాటలతో నృత్యాలు చేసుకుంటూ అమ్మవారి దేవాలయాల వద్ద బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయాల వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. బోనాల ఊరేగింపు సందర్భంగా జంబిగి గ్రామంలోని హనుమాన్ మందిర్ వద్ద భజన కీర్తనల నిర్వహించి రాత్రంతా జాగరణ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు యువకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పుష్పాంబరీగా.. వనదుర్గమ్మ

**- మాత సన్నిధిలో కలెక్టర్ దంపతులు**

**పాపన్నపేట, జులై 20 (జనంసాక్షి) :**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. ఆషాడమాసం చివరి ఆదివారం వివిధ రకాల పూలతో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు వనదుర్గమ్మను దర్శిం చుకున్నారు. ఆలయ అర్చకులు పార్థివ శర్మ,రాజశేఖర్ శర్మ మాతకు ప్రత్యేక పూజలు చేసి వారికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. దుర్గమ్మ తల్లి శోభాయమానంగా పుష్పాంబరీ గా భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తల్లిని దర్శించుకుని,తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



### అమ్మవారిని దర్శించుకున్న సీకేఆర్

**శివ్వంపేట, జూలై 20 జనంసాక్షి:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి శివంపేటలో ఆదివారం జరిగిన బోనాల పండుగ వేడుకలకు హాజరై గ్రామ దేవతలైన ముత్యాలమ్మ, పోచమ్మ దేవాలయాల్లో అమ్మ వార్లను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 30 కేజీల తీపి పదార్థాలతో కూడిన పరమాన్న ప్రసాదాన్ని తయారు చేయించి, తీసుకువచ్చి అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడి, పంటలతో పిల్లలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, మనస్ఫూర్తిగా అమ్మవార్లను కోరుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమయంలో ఆయన వెంట సరిగారి హరికృష్ణ, ఇసుగారి అరుణ్ కుమార్, కావేటి రాములు, ఆలయ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

### బోనం ఎత్తిన రాజిరెడ్డి

**శివ్వంపేట జూలై 20 జనంసాక్షి :** మండల పరిధిలో అల్లీపూర్, శివ్వంపేట, గోమారం గ్రామాలలో ఆదివారం వైభవంగా బోనాల జరిగింది. ఈ బోనాల పండుగ వేడుకలకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు, శివంపేట సొసైటీ చైర్మన్ చింతల వెంకట్ రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి, మండల నాయకులు మాధవరెడ్డిలు హాజరై దేవాలయంలో ముత్యాలమ్మ, పోచమ్మ, మైసమ్మ, రేణుక ఎల్లమ్మ అమ్మవార్లను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోమారంలో ఆవుల రాజిరెడ్డి బోనం ఎత్తుకొని మహిళలతో కలిసి నడిచి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వాళ్ళ దయతో ఈ ఏడాది సంమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మ వాళ్ళని వేడుకున్నట్లు రాజిరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవరెడ్డి, సుధీర్ రెడ్డి, నరసింహారెడ్డి, మహిళలు, గ్రామస్తుల పెద్ద సంఖ్యలో ఉన్నారు.





## చట్టాలపై అవగాహన ఉండాలి

**మానవపాడు, జులై 20 (జనం సాక్షి ) :** మహిళల రక్షణ కోసం భారత ప్రభుత్వం అనేక చట్టాలను రూపొందించింది. వాటిలో ముఖ్యమైన చట్టాల గురించి అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన సదస్సు కర్నూల్ కల్వరి మినిస్ట్రీ స్వచ్ఛంద సంస్థ ద్వారా, ఉండవెల్లి మండల పరిధిలో పుల్లూరు గ్రామ సంఘ కాపరి కే.ఇమ్మానియేల్ ఆహ్వానం మేరకు.. అడ్వకేట్ కరుణ జ్యోతి హాజరై మాట్లాడారు. మహిళా రక్షణ చట్టం 2005 గృహహింస వరకట్నం నిషేధ చట్టం 1961 లైంగిక వేధింపులు నిరోధక చట్టం జాతీయ మహిళా కమి షన్ చట్టం 1990 బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ఈ చట్టాలన్నీ మహిళలకు హక్కులను కాపాడడానికి వారిపై జరిగే హింసను నిరోధించడానికి ఉపయోగపడతాయని ఆమె మహిళాలకు తెలియజే సారు. చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని చట్టపరమైన సమస్యలను ఎదుర్కొంటుంటే న్యాయవాది సహాయం తీసుకోవాలని కల్వరి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు వి.అబ్రహం కొనియాడారు. ఈ కార్యక్రమంలో జే రాజేశ్వరి కె. ఏమిమా, సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిసి వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి



**హుస్నాబాద్, జూలై 20 (జనంసాక్షి):** ఇటీవల ఆత్మహత్యయత్నానికి యత్నించిన ఇద్దరు విద్యార్థులు ఉంటున్న హు స్నాబాద్‌లోని బిసి వసతి గృహాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగ మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు చిత్తారి రవీందర్, మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు సందర్శించారు. ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్య యత్నానికి గల కారణాలను హాస్టల్ వార్డెన్ భద్రయ్యను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఏ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని గ్రంథాల చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. విద్యార్థులు హాస్టల్‌లో ఇతర విద్యార్థుల తినుబండారాలను దొంగిలించి తినడంతో పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు ఇద్దరు విద్యార్థులను మందలించారని హాస్టల్ వార్డెన్ తెలిపారు. దీంతో భయాందోళనకు గురై వారు దోమల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారన్నారు. హాస్టల్ పిల్లలకు ఎలాంటి సమస్యలున్న మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలన్నారు.

## రెండో రోజుకొనసాగుతున్న సప్తహభజన

**మల్దకల్ జూలై 20 (జనంసాక్షి) :** మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సప్త భజన కార్యక్రమం రెండో రోజు ఆదివారం కొనసాగుతున్నది. వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రతి సంవత్సరం ఈ సప్తహ భజన కార్యక్రమం జరుగుతుంది. శ్రీ గిరీశాచల యోగీశ్వర భజన కళాకారుల సమితి అధ్యక్షుడు ప్రసాద్ చారి, ప్రముఖ హార్మోనిస్టు పచ్చర్ల రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. సంకాపురం తిమ్మప్ప, పర్దేపురంసోమన్న, మురళీధర చారి,వెంకటేశ్వర్లు,పెద్దొడ్డి రవి, యు గోపాల్, పెద్దొడి,మల్దకల్ భజన మండలి వారుపాల్గొని భక్తి పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి, అరవింద రావు,చంద్రశేఖర రావు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 23న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

### పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. భాస్కర్




**మక్తల్, జూలై 20 (జనంసాక్షి)**
విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23న జరిగే విద్యాసంస్థల బంద్‌కును విజయవంతం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి భాస్కర్, పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. సంధ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న విద్యాసంస్థలను గాలికి వదిలేయడం జరిగిందని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థలకు గత మూడు సంవత్సరాల నుండి రావలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల రూపాయలు బకాయిలో ఉండడం వలన ఆ విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి అనేక రకాలైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారు. వేల రూపాయలు ఉన్నందువల్ల ఫీజు కట్టలేని విద్యార్థులు చదువులను మధ్యలో నిలుపువేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను వంటశాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అమ్మాయిలు అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాల లోనే భవనాలు మరుగుదొడ్లు మూత్రశాలలో వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్పోరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఈ ఒక్క ప్రైవేటు కార్పోరేట్ విద్యా సంస్థను నడవడం లేదు. ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దండను చేస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలి. తదితర డిమాండ్స్ పైన జూలై 23వ తేదీన నాడు వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థలకు బంధు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఈ బంద్ కు ప్రైవేటు, కార్పొరేట్, విద్యాసంస్థల యజమాన్యాలు అట్లాగే విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు అజయ్, రాకేష్, క్రాంతి, అంజి, మహేష్‌లు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత లేదు

### జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్

**మాగనూర్(జనం సాక్షి):** మండలంలోని ఆగ్రో, పిఏసిఎస్ ఎరువుల దుకా ణాలను జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, ఎఓ సుదర్శన్ గౌడ్ ఆదివారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా, ప్రస్తుత అవసరాలకు మేర రైతులు యూరియా కొనుగోళ్లు చెయ్యాలన్నారు. యూరియా దొరకదు అనే తప్పుడు సమాచారాల వల్ల చాలా మంది రైతులు ముందస్తు గానే రెండవ మూడవ దఫా ఎరువులు కొని దాచుకుంటు న్నారనీ తెలిపారు. అలా కాకుండా ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడే కనుగొలు చేయాలని కోరారు. మార్క్ ఫెడ్ నుండి ఎప్పటికప్పుడు యూరియా సరఫరా చేస్తామని తెలిపారు. ప్రస్తుతం పి ఎ సి ఎస్ నందు 1500 బస్తాలు, ఆగ్రో నందు 500 బస్తాల యూరియా అందుబాటులో ఉందనీ తెలిపారు. ప్రతిరోజు కూడా వస్తూ ఉంటుందని, రైతులు అధైర్య



పడవద్దని తెలిపారు. తనిఖీలో పిఏసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి సిఓ ఆంజనేయులు కార్యదర్శి సగరం వెంకటేష్ ఆగ్రో యజమాని మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ యూత్ నూతన కమిటీ ఎన్నిక

**బిజినేపల్లి జులై 20 జనం సాక్షి :**
బిజినేపల్లి గ్రామ ఛత్రపతి శివాజీ యూత్ అసోసి యేషన్ నూతన కమిటిని ఎన్నుకున్నట్లు నూతన అ ధ్యక్షుడు గంగనమోని హరీష్ ఆదివారం తెలిపారు. ఉపాధ్యక్షులుగా రాము, అభిషేక్ చారి, రాజు, నరేందర్, పరమేష్, ప్రధాన కార్యదర్శిగా చీర్డం తిరుపతయ్య, కోశాదికారి, కార్యదర్శులు, సలహాదారులు, సోషల్ మీడియా ఇన్చార్జీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. శివాజీ మహరాజ్ ఆశయాలను ప్రేరణగా తీస లకొని గ్రామంలో రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి యువశక్తిని సమాజహితం దిశగా పాటుపడుతామని అన్నారు.



# వాహనాల తనిఖీలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** జిల్లా కేంద్రంలోని ఏ క్లాస్ పూర్, యద్గిరి ప్రధాన రహదారిలో ఏఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి, వాహనాలపై ఉన్న పాత బకాయిలు చెల్లించాలని, వాహనాలకు సరైన పత్రాలు లేని వారికి, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించి, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. ఒక నిమిషం ఆలస్యం - ఒక జీవితం రక్షణ, నిబంధనలు పాటించండి ప్రాణాలను కాపాడుకోండి, వాహనదారులకు అవగాహన కల్పిం చారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ లో వాహనాలు నడపరాదని తెలిపారు. రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ వాహనాలకు ఇన్సూరెన్స్, నెంబర్ ప్లేట్, ఆర్ సి కలిగి ఉండాలని, డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని పలు సూచనలు చేశారు.

## సిపిఐ జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ




**సంగారెడ్డి, జులై 20 (జనం సాక్షి) :** సిపిఐ నాలుగో మహాసభలను ఆగస్టు 2,3వ తేదీల్లో జరగనున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజొద్దిన్ అన్నారు. ఆదివారం సదాశివపేటలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా నాలుగో మహా సభల కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ నారాయణఖేడ్లో వచ్చే నెల రెండు మూడవ తేదీల్లో నిర్వహించ్చే జిల్లా మహాసభలను జయప్రదం చేసేందుకు కార్యకర్తలు నాయకులు చేయాలన్నారు. సదాశివపేట సంగారెడ్డి మునిపల్లి కొండాపూర్ నుండి సిపిఐ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్య సదాశివపేట సంగారెడ్డి మునిపల్లి కొండాపూర్ మండలాల నుండి సిపిఐ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.ఎ. రెహమాన్, వ్యవసాయ కార్మిక సంఘం మహిల కార్యదర్షి బుజ్జమ్మ, సీనియర్ నాయకులు పూలమ్మ, మునిపల్లి మండల నాయకురాలు గంగమ్మ, లడ్డు లక్ష్మి, శివ లీలా, సరస్వతి, బేబీ, బిపాషా తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించండి

**- భాజపా మండల పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు**

**అమీన్పూర్, జూలై 20 (జనం సాక్షి)**
అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని భాజపా మండల పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు డిమాండ్ చేశారు. ఆదివారం పటేల్ గూడా సిద్ధార్థ కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లపై వర్షపు నీరు చేరి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో కాలనీలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేవన్నారు. అధికారులు స్పందించి వెంటనే కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే భాజపా ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## డబుల్ రోడ్ల నిర్మాణానికి రూ. 42 కోట్లు మంజూరు

**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజా ప్రతినిధులు ప్రజలు**



**రాయికోడ్ జూలై 20 (జనం సాక్షి)**
రాయికోడ్ మునిపల్లి మండలంలోని రెండు డబల్ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ 42 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు తెలిపారు. మండలంలోని సింగీతం నుండి కోడూరు వరకు తాటిపల్లి నుండి పెద్దలోడి మీదుగా క్యాసారం వరకు డబల్ రోడ్డు నిర్మించేందుకు ఈ నిధులను మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇరు మండలాల ప్రజాప్రతినిధులు మంత్రి దామోదర్‌ను తన నివాసంలో కలిసి స్వీట్ తినిపించి ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నిధులు మంజూరు చేయించిన మంత్రి దామోదర్‌కు సింగీతం ఔరంగానగర్ ఎంకేపల్లి హస్నాబాద్ కోడూర్ తాటిపల్లి పెద్దలోడి పిల్లోడి కల్లపల్లి బేలూరు చిలపల్లి గార్లపల్లి మక్త క్యాసారం తదితర గ్రామాల ప్రజలతోపాటు ఇరు మండలాల ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక నిధులు మంజూరు చేయడం హర్షణీయం

**మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్**



**మక్తల్, జూలై 20 (జనంసాక్షి)**
తెలంగాణలో మూడు జిల్లాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయటం పట్ల ఊట్కూరు మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి దేశంలో అధికారం చేపట్టిన నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ప్రధాన ఆలోచనతో ఉంది కాబట్టి అందులో భాగంగా 2021-2022వ సంవత్సరంలో నిర్వహించిన దేశవ్యాప్త సర్వే ఆధారంగా వర్షపాతం అధికంగా ఉన్న జిల్లాలుగా దేశంలో 12 రాష్ట్రాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాగా ఉన్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని మహబూబ్ నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్ జిల్లాలను ఎంపిక చేయడం చాలా సంతోషకరమని అన్నారు. వీటికి కరువు నివారణ నిమిత్తం 15వ ఆర్థిక సంఘం సూచన మేరకు జాతీయ నిర్వహణ విపత్తు నిధి కేంద్రం 100 కోట్లను కేటాయించడం శుభ పరిణామం. ఏవైతే జిల్లాలో ఎంపిక చేయబడ్డాయో ఆ జిల్లాల్లో వ్యవసాయ ఉత్పత్తి బలోపేతం చేయడానికి, పర్యావరణ మద్దతుగా అదేవిధంగా గ్రామీణ రైతు కుటుంబాల ఆదాయ భద్రతకు కేటాయించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

## రేషన్ కార్డుల పంపిణీ చారిత్రాత్మకం

ఎవరికి ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాదాపు 3500 ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించిందని, ఇందిరమ్మ ఇళ్ల పనులు జోరుగా సాగుతున్నాయని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజలకు అన్ని విషయాలు తెలుసని ప్రజలను మించిన విజ్ఞులు ఎవరూ లేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మార్కెట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎ.రవి కుమార్, సీనియర్ నేత కోళ్ల వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్, ఫయాజ్, వల్లంపల్లి లక్ష్మణ్, గొల్లపల్లి నారాయణ, శంషుద్దీన్, కావలి రాజేందర్, వాకిటి శ్యామ్, వాకిటి హన్మంతు, పంచలింగాల నగేష్, గద్వాల రవి, టీవీ వెంకటేష్, ఉసాముద్దీన్, మహబూబ్, మిస్కిన్ నాగరాజ్, బాల్ రాజ్, కల్లూరి గోవర్ధన్, బోయ నర్సింహ, భాస్కర్, అఫ్రోజ్, దండు రాము, నరసింహ, వాకిటి కిష్టప్ప, వాకిటి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చేర్యాల జూలై 20 (జనంసాక్షి) :** జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం చేర్యాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు పలువురి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులో నంగి రామకృష్ణయ్య రూ. 9000,అంబటి ఎల్లయ్య రూ.10000, బండై మాధవి రూ.15000, వల్లకాటి వెంకటేశ్వర్లు రూ. 22500, పిల్లి ఉమా రూ.13500, కొండ మల్లేశం రూ.56500 ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య, జిల్లా నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ పూర్మ వెంకటరెడ్డి, యూత్ ఇన్చార్జి శివగారి అంజయ్య, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, యాట యాదగిరి, బిరెడ్డి ఇన్నారెడ్డి, పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్, పచ్చిమడ్ల మానస, నర్రా ఐలయ్య, కూరపాటి మధు, బుడిగే శీను గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





## మందకృష్ణ మాదిగను కలిసిన మండల మండల వాసులు

**మహమ్మదాబాద్ జూలై 20 (జనంసాక్షి ) :**
వికలాంగులకు రూ.6000, వృద్ధులకు రూ.4000 పెంచి నెలనెల చేయూత పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహబూబ్నగర్లోని క్రౌన్ గార్డెన్‌లో నిర్వహించిన చేయూత పెన్షన్ సమావేశానికి విచ్చేసిన మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో మహమ్మదాబాద్ మండలవాసులు విహెచ్‌పిహెచ్ రాష్ట్ర నాయకులు దానకారి రవి,విశ్వహిందూ పరిషత్ మండలాధ్యక్షుడు నాగరి,వేణు గౌడ్, తదితరులు ఘనంగా సన్మానించారు.

## సిపిఐ మహాసభను విజయవంతం చేయాలి



**రేవల్లి, జూలై 20 (జనంసాక్షి)**
రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో సిపిఐ కార్యకర్తలు ఈనెల 23, 24న ఆత్మకూరులో జరిగే సిపిఐ మహాసభ కరపత్రాలు విడుదల గ్రామం, మండలం పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని మహాసభలు విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సిఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మ్మెశ, ఉప ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ, హరీష్, శేఖర్, అంజల్, నాగరాజు పాల్గొన్నారు.

## వేగవంతంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**అమరచింత జూలై 20 (జనం సాక్షి)**
ఆదివారం మండలంలోని చింతరెడ్డిపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో వేగంగా దూసుకుపోతున్న ఇంటి నిర్మాణం పనులు జరుగుతున్నాయి. చింతరెడ్డి పల్లె గ్రామంలో లబ్ధిదారుడు జ్యోతివెంకటయ్య గౌడ్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం లో భాగంగా ఆదివారం ఇంటిదగ్గర ఇంటి మాలమార్కము కార్యక్రమంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, అమరచింత పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్ , చుక్క వెంకట్ రెడ్డి చెన్నారెడ్డి ,మాజీ ఎంపీటీసీ చుక్క వెంకట్ రెడ్డి మోరెడీ శ్రీనివాస్ రెడ్డి చెన్నయ్య , మోరెడీ వెంకట్రాములు పి వెంకట్ రెడ్డి రికో తదితరులు పాల్గొన్నారు.



# చలో వనపర్తిని జయప్రదం చేయండి




**అమరచింత, జూలై 20 (జనం సాక్షి)**
టియుసిఐ రాష్ట్ర మహాసభలు జులై 31న జిల్లా కేంద్రంలో జరిగే చలో వనపర్తి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అని వక్తలు కోరారు. తెలంగాణ ప్రగతి శీల బీడీ కార్మిక సంఘం జేఎన్ దేవదానం టియుసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆదివారం అమరచింత మండల కేంద్రంలో మార్క్స్ భవన్‌లో తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ వనపర్తి జిల్లా ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా జెఎన్ దేవదానం హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 8 సంవత్సరాల నుండి బీడీ కార్మికులకు జీవన భృతి పెన్షన్ మంజూరు చేయకుండా కార్మికులను నానా ఇబ్బందులు పెడుతూ జీవన భృతి పెన్షన్ సైట్ బందు చేశారు. అని దీనితో బీడీ కార్మికులకు చాలా నష్టం జరుగుతుంది. గత ప్రభుత్వం కార్మికులను నట్టేట ముంచితే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాక ముందు బీడీ కార్మికులకు పిఎఫ్‌తో సంబంధం లేకుండా జీవన భృతి పెన్షన్ ఇస్తామని, ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌లను పెంచుతామాని అధికారంలోకి వచ్చాక 20 నెలలు గడుస్తున్న కనీసం బీడీ కార్మికుల సమస్యలపై నోరు కూడా మేదపడం లేదు బీడీ కార్మికుల యొక్క బతుకులు రోజురోజుకు దిగజారిపోతుందని అన్నారు. అలాగే బీడీ వర్కర్స్ కు పిఎఫ్ సమస్యలు ఉమ్మడి జిల్లా వ్యాపితంగా చాలా వరకు పెండింగ్ లో ఉన్నాయన్నారు, బీడీ కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వ్యతిరేకంగా టి యు సి ఐ ఆధ్వర్యంలో జులై 31 న జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే కార్యక్రమానికి జిల్లా లోని బీడీ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు ఏ, సామెలు, పి, అరుణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి సి, రాజు, జిల్లా నాయకులు వరప్రసాద్, చెన్నమ్మ, వెంకటేశ్వరమ్మ, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం బిజెపి ధర్నా

- హాజరుగానున్న బిజెపి రాష్ట్ర నేత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**ఉర్కొండ, జులై 20 (జనం సాక్షి) :**
భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు రాని వారి కోసం మద్దతుగా జులై 22 మంగళవారం రోజు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు మండల ఎమ్మార్వో ఆఫీసు ఆవరణలో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరవుతున్నారనీ బిజెపి నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రతి గ్రామం నుండి బిజేపి జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిఈ సందర్భంగా తెలియజేశారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలి: ఎమ్మెల్యే



**తిమ్మాజిపేట, జులై 20 (జనం సాక్షి) :**
రైతులకు అన్ని రకాల సేంద్రియ ఎరువులు పురుగుల మందులు నాణ్యమైనవి అందించాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో మన గ్రోమోర్ సెంటర్‌ను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజా నిర్వహించి కొనుగోలు ప్రారంభించారు. సేంద్రియ ఎరువులు పురుగుల మందులు అన్ని రకాల ఎరువులు అన్ని రకాల పనిముట్లు రైతులకు అందుబాటులో ఉన్నాయని త్వరలో డ్రోన్ స్ప్రేయర్స్ రానున్నట్లు మన గ్రోమోర్ ఏరియా మేనేజర్ జె వివిఎస్ ప్రసాద్ ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో విండో ఉపాధ్యక్షులు రాందేవ్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి నాయకులు మల్లయ్య గౌడ్, దేవస్వామి, ముబారక్, రావుఫ్, భాస్కర్, రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మాధవ్, నాగసాయిలు, సురేందర్, తదితరులు వున్నారు.